

ఖానాపూర్ టౌన్ : గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జాన్సన్ నాయక్




తర్లపాడులో గాంధీ జయంతిలో పాల్గొన్న గ్రామస్తులు

# గాంధీజీకి ఘన నివాళి

**● నియోజకవర్గ వ్యాప్తంగా మహాత్ముడి జయంతి ● నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు**

ఖానాపూర్ టౌన్, అక్టోబర్ 2 : జాతిపిత మహాత్మా గాంధీ సిద్ధాంతాలు నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భుక్యా జాన్సన్ నాయక్ అన్నారు. మహాత్మాగాంధీ 154వ జయంతిని పురస్కరించుకొని జాన్సన్ నాయక్ నివాసంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గాంధీ చూపిన అహింసా మార్గం ద్వారా శాంతియుతంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి రాజగంగన్న, కడెం జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు, ప్రజాప్రతినిధులు కావలి సంతోష్, రాథోడ్ రామునాయక్, కొక్కుల ప్రదీప్, బలగం రమేశ్, సాబీర్ పాషా, సల్ల వంశీ, ఎనుగుల రాజేశ్, అంగార్ నవీన్, ఎడ్ల రాజన్న, షేక్ షఫీ తదితరులున్నారు.



కడెంలో గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

### ఖానాపూర్ మండలంలో..

ఖానాపూర్ రూరల్, అక్టోబర్ 2 : ఖానాపూర్ పట్టణంలోని మున్సిపాలిటీలో సోమవారం వాసవీ క్లబ్, వనిత క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీ, శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ జితేందర్, ముక్క కిషన్, సామ లక్ష్మీనారాయణ, సతీశ్ కుమార్, మానస, స్రవంతి, వరలక్ష్మీ, గన్నారపు రాజేందర్, పాలెపు సుదర్శన్, గీతా రాణి, వాసవి, గంప గంగాధర్, కూరగాయల సతీశ్ కుమార్, కట్కం అశోక్, పడిగెల అశోక్, గంప లచ్చన్న, పద్మ లక్ష్మి పాల్గొన్నారు. ఖానాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలాలు వేసి నివాళులర్పించారు. తర్లపాడులో ఈజీఎస్ ఇన్‌చారి ఏపీఎం సట్ల రమేశ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ది నర్సయ్య, గాండ్ల శ్రీనివాస్, వెంకటేశ్, కార్యదర్శి రిజ్వానా, రత్నం పాల్గొన్నారు.

### కడెంలో..

కడెం, అక్టోబర్ 2 : కడెం మండలకేంద్రంలో తహసీల్దార్ రాజేశ్వరి ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెద్దబెల్లాల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రమాదేవి ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది, స్థానిక నాయకులు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కడెం మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి రాజేశ్‌నాయక్, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో నాయబ్ తహసీల్దార్ చిన్నయ్య, అయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



కడెం తహసీల్దార్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న అధికారులు

### పెంబిలో..

పెంబి, అక్టోబర్ 2: మండలంలోని పలు గ్రామాల్లో గాంధీ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. పెంబి మండల కేంద్రంలో సర్పంచ్ పూర్ణచందర్ గౌడ్, యువకులు, నాయకులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్ మాట్లాడుతూ... గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూకృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగారెడ్డి, ఎంపీవో చిక్యాల రత్నాకర్ రావు, సర్పంచ్‌లు పూర్ణచందర్, సుధాకర్ నాయకులు బడుగు మల్లేశ్, చిన్నయ్య, సదానందం, శంకర్, రాజు, గోపి, అంగన్‌వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు.



రాంపూర్‌లో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు, ప్రజలు



పెంబిలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

# బీటీ రోడ్లతో పల్లెలకు మెరుగైన రవాణా

**ఎంపీపీ సింగరి కిషన్**

దస్తురాబాద్, అక్టోబర్ 2 : బీఆర్ఎస్ ప్రభుత్వం మారుమూల పల్లెలకు బీటీ రోడ్లు నిర్మించి మెరుగైన రవాణా సౌకర్యం కల్పిస్తున్నదని ఎంపీపీ సింగరి కిషన్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని భూత్కుర్ గ్రామం నుంచి పెర్కపల్లె వరకు లింక్ రోడ్డు (బీటీ రోడ్డు) నిర్మాణ పనులకు నాయకులు, గ్రామ ప్రజలతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గిరిజన శాఖ ద్వారా భూత్కుర్ గ్రామం నుంచి పెర్కపల్లె వరకు లింక్ రోడ్డు (బీటీ) నిర్మాణానికి రూ. కోటీ 11 లక్షలు మంజూరు చేసిందని తెలిపారు. అటవీ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, ఎమ్మెల్సీ దండె విఠల్, నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ కృషితోనే ఈ బీటీ రోడ్డు మంజూరయ్యాందని, వారికి ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞాతలు తెలుపుతున్నామన్నారు. బీటీ రోడ్డు నిర్మాణం పూర్తయితే రెండు గ్రామాల ప్రజలకు ఇబ్బందులు తొలగిపోతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సంతపూరి శారదశ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచుల మారాజు పోశవ్వసత్తన్న, అప్పని ప్రభాకర్, నిమ్మతోట రాజమణి శివయ్య, ఉప సర్పంచ్‌లు శ్రీనివాస్, నరేశ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ముడికే ఐలయ్య యాదవ్, మహిళా అధ్యక్షురాలు జయలక్ష్మి, బీఆర్ఎస్ గ్రామాల అధ్యక్షులు పార్వతి లచ్చన్న, ఎండపెల్లి గంగన్న, రైతు బంధు అధ్యక్షుడు తేలు తిరుపతి, నాయకులు దాసరి సుధాకర్, బొమ్మెన గోపి, శ్రీనివాస్, రవీంద్రాచారి, విశ్రాంతి ఉపాధ్యాయుడు అడ్డగూరి ప్రభాకర్, కాంట్రాక్టర్ సుకుమార్, అభిలాష్, రెండు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి నినాదాలు చేస్తున్న ప్రజాప్రతినిధులు,నాయకులు

## సింగాపూర్ పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



సింగాపూర్ ఆలయంలో పెద్దమ్మ తల్లికి పూజలు చేస్తున్న భక్తులు

ఖానాపూర్ రూరల్, అక్టోబర్ 2 : ఖానాపూర్ మండలంలోని సింగాపూర్ గ్రామం పెద్దమ్మ తల్లి ఆలయానికి సోమవారం పలు గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చారు. ఆలయ పూజారి లింగన్న పెద్దమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి.. భక్తులకు తీర్థాప్రసాదాలు అందజేశారు. భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించి వనభోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో పులివేని రవికుమార్, రాజేశ్, మల్లీశ్వరి, దాసరి రోజా, త్రిష, తేజశ్విని, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పంచాయతీల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



కొత్తమద్దిపడగలో జీపీ కార్యాలయానికి భూమిపూజ చేస్తున్న నాయకులు

కడెం, అక్టోబర్ 2 : గ్రామ పంచాయతీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదని పెద్దబెల్లాల్ సర్పంచ్ రమాదేవి అన్నారు. సోమవారం నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనం కోసం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెద్దబెల్లాల్‌ను నూతన పంచాయతీగా ఏర్పాటు చేసి, అనేక అభివృద్ధి పనులు చేసిందని కొనియాడారు. ఉమ్మడి పంచాయతీలో అనేక ఇబ్బందులు పడాల్సి వచ్చిందని, కొత్త పంచాయతీ ఏర్పాటు తర్వాత అనేక సమస్యలు పరిష్కార మయ్యాయని చెప్పారు, నర్సరీల ఏర్పాటు, శ్మశాన వాటిక నిర్మాణం, క్రీడా ప్రాంగణాలు, రైతు వేదిక, పల్లె దవాఖాన, ట్రాక్టర్, ట్యాంకర్ కొనుగోలు, రోడ్ల నిర్మాణాలు ఇలా అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. పంచాయతీకి నూతన భవనం నిర్మాణం కోసం రూ. 22 లక్షలు కేటాయించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, ఉపసర్పంచ్ రవీందర్, ఈజీఎస్ క్షేత్ర సహాయకుడు తుప్ప రాజలింగం, బీఆర్ఎస్ గ్రామ కమిటీ కార్యదర్శి బత్తుల బాలరాజు, వీడీసీ సభ్యులు, స్థానిక నాయకులు, తదితరులున్నారు.

## మరో మండలం వద్దు

కడెం, అక్టోబర్ 2 : కడెం మండలకేంద్రంగానే మండలం ఉండాలని, కడెం మండలంలో మరో మండల ఏర్పాటు నిర్ణయం సరికాదని ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు అన్నారు. సోమవారం మండలంలోని ధర్మాజిపేట, కొత్తమద్దిపడగ, పాతమద్దిపడగ, నచ్చన్‌ఎల్లాపూర్, మాసాయిపేట, ఎలగడప, దిల్దార్‌నగర్, సారంగపూర్, నర్సాపూర్ గ్రామాల సర్పంచులు కడెం హరిత రిసార్ట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నూతన మండలంగా లింగాపూర్‌ను ఆయా గ్రామాలను కలిపి మండలంగా ఏర్పాటు చేయించేలా కొందరు ప్రజాప్రతినిధులు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఈ విషయమై మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, కలెక్టర్ వరుణ్‌రెడ్డికి కలిసి తమ ఇబ్బందులను విన్నవిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, ఎంపీటీసీలు, స్థానిక నాయకులు, తదితరులున్నారు.

## ప్రతి కూలీకి ఉపాధి పని కల్పించాలి



రేవోజిపేటలో మాట్లాడుతున్న ఏపీవో రవి ప్రసాద్

దస్తురాబాద్,అక్టోబర్2 : ఉపాధి హామీ పథకంలో ప్రతి కూలీకి 100 రోజుల పనిని కల్పించాలని ఎంపీపీ సింగరి కిషన్, ఏపీవో రవి ప్రసాద్ టీఏలకు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. పలు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సోమవారం సర్పంచుల అధ్యక్షతన గ్రామ సభలను నిర్వహించారు. 2023-2024లో చేపట్టే బోయే పనుల బడ్జెట్ ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. చేపట్టబోయే పనులను గుర్తించాలని సూచించారు. అర్హులైన వాకి జాబ్ కార్డులు అందించాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని నిలిపివేయాలని తీర్మానం చేశారు. పంచాయతీ కార్యదర్శులు,టీఏలు గోవింద్, వినోద్, ఫీల్డ్ అసిస్టెంట్లు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.